www.manatelangana.news
మన తెలంగాణ

# ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాను కలిగి ఉండాలి

- బ్యాంకులు అందించే బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- సైబర్ నేరాల పట్ల ఖాతాదారులు జాగ్రత్తగా ఉండాలి
- జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్



మన తెలంగాణ/కొండపాక :మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకెళ్లాలని, ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా తప్పనిసరి అని సిద్ధిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్,జిల్లా ఆర్థిక విభాగం డిప్యూటీ డైరెక్టర్ రితీష్ పాటిల్ అన్నారు. సోమవారం కొండపాక మండల కేంద్ర పరిధిలో ఏర్పాటుచేసిన ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సును జిల్లా ఆర్థిక సేవా విభాగం యూనియన్ బ్యాంకు,డిసిసిబి బ్యాంక్ ఆధ్వర్యంలో లీడ్ బ్యాంకు మేనేజర్ హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంక్ అకౌంట్ కలిగిన ప్రతి ఖాతాదారులు వారి ఖాతాను నడుపుకుంటూ భీమా ప్రీమియం చెల్లించుకుంటూ ప్రయోజనాన్ని పొందడానికి రీ కెవైసి చేయాలని సూచించారు. ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి బీమా, ప్రధాన్ మంత్రి సురక్షా బీమా, అటల్ పెన్షన్ యోజన వంటి సామాజిక భద్రతా పథకాల ప్రాముఖ్యతను వివరించారు. పియంఈజీపి,పియంఎఫ్ మంఈ,ముద్రా లోన్ వంటి ప్రభుత్వ పథకాల క్రింద రుణాలను బ్యాంకులు వేగవంతంగా మంజూరు చేయాలని సూచించారు.సైబర్ క్రైమ్ పట్ల ఖాతాదారులు బ్యాంక్ సూచించిన సూచనలను పాటించాలన్నారు.ప్రతి ఒక్కరికీ బ్యాంక్ అకౌంట్ ఉండాలి. బ్యాంకులు అందించే అన్ని రుణ సదుపాయాలనువినియోగించుకొని ఆర్థిక స్వావలంబన సాధించాలని తెలియజేశారు. డిజిటల్ బ్యాంకింగ్ ను వినియోగించుకొని సైబర్ నేరగాళ్ళపట్ల జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు.అనంతరం ఇంతకు ముందు భీమా ప్రీమియం చెల్లించి మరణించిన వారి కుటుంబ సభ్యులకు రూ.2 లక్షల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు కామేశ్వర్ రావు, చేతన్ గోర్కే, శ్రీహరి, వీర రాఘవ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.